GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Revenue Department - Land Acquisition – The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Act, 2018 (Act No.22 of 2018) – The Right Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Rules, 2018 – Telugu version of Preliminary Notification of draft rules issued in G.O.Ms.No.390, Revenue (L.A) Department, dated 23.07.2018 - Issued.

==========

REVENUE (LAND ACQUISITION) DEPARTMENT

G.O.MS.No. 425 Dated: 14-08-2018

Read the following:

(1) The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act 2013 (Central Act No.30 of 2013)
(2) G.O.Ms.No.389, Revenue (L.A) Department, dated 20.11.2014.
(3) The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Act, 2018 (Act No.22 of 2018) published in the A.P.Gazette dated 30.05.2018.
(4) From the Spl.CS& Chief Commissioner of Land Administration, A.P., Vijayawada, Lr.No.L.A.I(1)/804/2015, dated 27.06.2018.
(5) G.O.Ms.No.390, Revenue (L.A) Department, dated 23.07.2018.

***

ORDER:

In the reference 5th read above, Government have issued English version of Preliminary Notification for publication of draft Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Rules, 2018.

2. Now, the attached Telugu version of the said Preliminary Notification is published in Andhra Pradesh Extraordinary Gazette, dated 14.08.2018.

3. Notice is hereby given that the said draft rules in Telugu version shall be taken into consideration after expiry of the period of fifteen days from the date on which the copies of this notification as published in the Andhra Pradesh Gazette are make available to the public.

4. Any objection or suggestion which may be received from any person with respect to the said draft rules in Telugu version within the period so specified shall be considered by the Government of Andhra Pradesh. If, suggestions/objections have already been made in response to English version, the same need not be repeated.

5. Objections or suggestions, if any, may be addressed to the Special Chief Secretary to Government, Revenue (L.A) Department, 4th Block, A.P.Secretariat, Velagapudi, Amaravathi, Guntur District.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

MANMOHAN SINGH
SPECIAL CHEIF SECRETAY TO GOVERNMENT

To.

The Commissioner of Printing, Stationery & Stores Purchase Department, A.P, Vijayawada (with a request to publish the Notification in the Andhra Pradesh Extraordinary Gazette)
The Spl.CS & Chief Commissioner of Land Administration, A.P., Vijayawada
The Commissioner, R & R, A.P., Auto Nagar, Vijayawada.
All the Departments of Secretariat
All the District Collectors/Spl.Collectors/LAOs in the State of Andhra Pradesh
Copy to:
The P.S to Secretary to Hon'ble CM
The P.S to Hon'ble Dy.CM(Rev)
The P.S to the Spl.CS (Rev)
The Law (H) Department
SF/SCs.

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

రెవెన్యూ శాఖ – భూసేకరణ – 2018, భూసేకరణ, పునరావాసం పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టంలో (2018 లోని 22వ చట్టం) – 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారాన్ని పొందేహక్కు, పారదర్శకత (ఆంధ్రప్రదేశ్) నియమావళి – ప్రాధమిక ప్రకటన ఉత్తర్వులు – జారీచేయడమయింది.

రెవెన్యూ (భూసేకరణ) శాఖ

జి.ఓ.ఎంఎస్.నెం.390 **తేదీ : 23-07-2018**

ఈ క్రింది వాటిని చదవండి.

1) 2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపన చట్టంలో నిష్పాక్షిక నష్ట పరిహారం పొందే హక్కు పారదర్శకత (2013లోని 30వ కేంద్ర చట్టం) చట్టం.
2) 20/11/2014 తేదీగల రెవెన్యూ (ఎల్ఎ) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.389.
3) 30/5/2018 తేదీగల ఎపి గెజిటులో ప్రచురించిన 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (ఆంధ్రప్రదేశ్ సవరణ) (2018 లోని 22 వ చట్టం).
4) 27/06/2018 తేదీగల విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రధాన కమీషనర్ వారి లేఖ నెం.ఎల్ఎ(1)/804/2015.

*****

<u>ఉత్తరువు</u> :

2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టాన్ని (2013 లో 30వ కేంద్ర చట్టం) పార్లమెంటు రూపొందించింది. ఈ చట్టం 2014, జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది.

2. కాగా, 2014, ఆంధ్రప్రదేశ్ భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత నియమావళిని పైన పేర్కొన్న 2వ జి.ఓ.లో ప్రభుత్వం జారీ చేసింది.

3. మరియు 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టంలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టాన్ని (2018లో 22వ చట్టాన్ని) చేయడమయింది. ఈ చట్టం 3వ నిర్దేశంలో పేర్కొన్నట్లుగా 2014 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చినట్లుగా భావించాలి.

4. కాగా, ఆంధ్రప్రదేశ్ భూపరిపాలన ప్రత్యేక కమీషనరు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పై 4వ నిర్దేశంలో సదరు చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూపొందించ వలసివున్న మసాయిదా నియమావళిని సమర్పించారు.

5. 2013 లో సదరు చట్టంలోని 112 వ విభాగంతో సహా 109 వ విభాగం క్రింద లోగడ ప్రచురణ తరువాత నియమావళిని రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారం కలిగి ఉంది.

6. తదానుసారంగా, 23-07-2018 తేదీగల ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజిటులో ఈ క్రింది ప్రకటనను ప్రచురించడమవుతుంది.

<u>ప్రాథమిక ప్రకటన</u>

2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013 లోని 30వ కేంద్ర చట్టం)లోని 109 వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్టి ఈ ప్రకటనకు జతచేసిన దిగువ పేర్కొన్న ముసాయిదా నియమావళిని ఇందుమూలంగా ప్రభావితులయ్యే అవకాశంవున్న వ్యక్తులందరీ సమాచారం నిమిత్తం సదరు చట్టంలోని 112 వ విభాగం క్రింద అవసరమైన విధంగా ఇందుమూలంగా ముద్రించడమయింది.

2. ఆంధ్రప్రదేశ్ గెజిటులో ప్రచురించిన విధంగా ఈ ప్రకటన ప్రతులు ప్రజలకు లభ్యంగా ఉంచిన తేదీ నుండి పదిహేను రోజుల కాల వ్యవధి ముగిసిన తర్వాత సదరు ముసాయిదా నియమాలను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది.

3. నిర్దిష్టపరిచిన కాలవ్యవధిలోపు సదరు మసాయిదా నియమాలకు సంబంధించి ఎవరేని వ్యక్తి నుండి అందిన ఏదేని ఆక్షేపణ లేదా సూచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడమవుతుంది.

4. ఏదేని ఆక్షేపణలు లేదా సూచనలను గురించి గుంటూరు జిల్లా, అమరావతి, వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయం 4వ బ్లాకులోగల రెవెన్యూ (ఎల్ఎ) శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారికి లేఖ వ్రాయవచ్చు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి ఉత్తరువు క్రింద, వారి పేరిట)

డా. మన్మోహన్ సింగ్,

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

[23/7/2018 తేదీగల రెవెన్యూ (ఎల్ఎ) శాఖ. జి.ఓ.ఎంఎస్.నెం.390 కి అనుబంధం]

నియమావళి

అధ్యాయం - I

సాధారణ

1. సంగ్రహనామం, వర్తింపు :

(1) ఈ నియమావళిని 2018, భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో (ఆంధ్రప్రదేశ్) నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత నియమావళిగా పిలువనగును.

(2) ఈ నియమావళి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి వర్తింపు అవుతాయి.

(3) ఈ నియమావళి తక్షణమే అమలులోకి వస్తుంది.

2. **నిర్వచనములు** :

(1) సందర్భం ఇతరత్రా అవసరమయితే మినహా ఈ నియమావళిలో :-

(ఎ) ''చట్టం'' అంటే 2018, భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో (ఆంధ్రప్రదేశ్ సవరణ) నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన 2013, భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 30వ కేంద్ర చట్టం) అని అర్థం.

(బి) ''ఒప్పందం'' అంటే 1872, ఇండియన్ కాంట్రాక్టు చట్టంలో నిర్వచించిన విధంగా అని అర్థం.

(సి) ''అధీకృత అధికారి'' అంటే 2014, భూసేకరణ, పునరావాస పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత నియమావళిలో నిర్వచించిన విధంగా కలెక్టరు అని అర్థం.

(డి) ''ఫారం'' అంటే ఈ నియమావళికి జతచేసిన ఫారాలు అని అర్థం.

(2) ఈ నియమావళిలో వినియోగించి, నిర్వచించని అన్ని పదాలు, వ్యక్తీకరణల చట్టం మరియు 2014, భూసేకరణ పునరావాస, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత నియమావళిలో వాటికి ఆపాదించిన అర్థాన్ని కలిగి ఉంటాయి.

అధ్యాయం - II

చట్టంలోని 10 (ఎ) విభాగం క్రింద రాష్ట్ర ప్రభుత్వ అధికారం

3. మొదటి దశలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న పరిపాలక శాఖ ప్రాజెక్టు కోసం అవసరమైన భూమి కోసం విస్తీర్ణాన్ని ఖరారు చేస్తుంది.

4. 3వ నియమం క్రింద, అవసరమైన భూమి విస్తీర్ణాన్ని ఖరారు చేసిన తర్వాత చట్టంలోని 10 (ఎ) విభాగం క్రింద ఫారం-ఎ(1)లో అభ్యర్థిస్తున్న పరిపాలక శాఖ అవసరమైన ప్రతిపాదనను ఇవ్వవచ్చును.

5. అభ్యర్థిస్తున్న ఏజెన్సీ ఫారం-బిలో సంబంధిత జిల్లా కలెక్టరుకు అభ్యర్థనను ఇవ్వాలి.

అధ్యాయం - III

23(ఎ) విభాగం క్రింద, ఇచ్చిన సమ్మతి

6. ఫారం – సి లో జిల్లా కలెక్టరు ప్రకటన జారీ చేసి, భూసేకరణ ప్రోసీడింగులకు సంబంధించి ఏదేని దశలోనైనా సంప్రదింపుల ద్వారా ప్రొసీడింగ్స్ పరిష్కరణ కోసం చట్ట నిబంధనలను అమలు చేయవచ్చును.

7. (ఎ) సంప్రదింపుల ద్వారా వారి క్లెయిమ్ లను పరిష్కరించడానికి వారి సమ్మతి కోసం ఫారం-డిలో సేకరణ క్రింద ఉన్న భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరికి అట్టి ప్రొసీడింగుల నిమిత్తం జిల్లా కలెక్టరు నోటీసును జారీ చేయాలి.

   (బి) (i) ప్రయోజనం గల వ్యక్తులు వారి సమ్మతిని ఫారం-ఇ-I (భూయజమానులు)లో సమర్పించవచ్చును.

   (ii) భూ యజమానులు కాని ప్రయోజనం గల వ్యక్తులు వారి సమ్మతిని ఫారం-ఇ-II లో సమర్పించవచ్చును.

   (సి) న్యాయపరమైన భూయజమానులను ఖరారు చేసిన తర్వాత జిల్లా కలెక్టరు ఫారం-ఎఫ్ లో ఒక ప్రకటనను జారీ చేయడమవుతుంది.

8. దిగువ పేర్కొన్న అధికారులతో కూడిన సంప్రదింపుల కమిటీ సంప్రదింపును చేపట్టాలి.

   (i) జిల్లా కలెక్టరు

   (ii) జాయింట్ కలెక్టరు

   (iii) రెవెన్యూ డివిజినల్ అధికారి/డిప్యూటీ కలెక్టరు – కమిటీ కన్వీనరు.

   (iv) వర్క్స్ శాఖ (అభ్యర్థిస్తున్న శాఖ కాకుండా) కార్యనిర్వాహక ఇంజనీరు.

   (v) అభ్యర్థిస్తున్న శాఖ ప్రతినిధి.

9. సంప్రదింపులలో కుదుర్చుకున్న పరిష్కారాన్ని భూయజమానుల కోసం జి-1 ఫారంలో మరియు భూ యజమానులు కాని వారికోసం ఫారం-జి-II లో ఒక ఒప్పందంగా నమోదు చేయాలి.

10. అట్టి ఒప్పదంలోని నియమాల ప్రకారం కలెక్టరు నిర్ణయం తీసుకోవాలి.
అయితే, 2014, భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత నియమావళిలో 26 నుండి 28 వరకు గల నియమాలతో పాటుగా 2013, భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలోని 30,31 విభాగాలలోని నిబంధనల క్రింద పొందుపరిచిన నష్టపరిహారం కంటే 9వ నియమం క్రింద జారీ చేసిన ''అవార్డు'' అధిక నష్టపరిహారాన్ని సమకూర్చాలి.

అధ్యాయం –III (ఎ)

చట్టంలోని 10 ఎ విభాగం క్రింద రాష్ట్ర ప్రభుత్వ అధికారం

10 (ఎ) II, III అధ్యాయం నుండి మినహాయింపు కోసం కార్యవిధానం.

1. రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభ్యర్థిస్తున్న పరిపాలక శాఖ మొదటి దశగా 10 ఎ విభాగం క్రింద ప్రాజెక్టుల కోసం అవసరమయిన కనీస విస్తీర్ణాన్ని ఖరారు చేయాలి.

2. ఒక నిర్దిష్ట ప్రాజెక్టు కోసం 3వ నియమం క్రింద అవసరమైన కనీస విస్తీర్ణాన్ని ఖరారు చేసిన తరువాత, ఫారం 'బి', బి (1) మరియు బి (2) తో పాటు ఫారం ఎ(1) లోని అధ్యాయం II & III క్రింద మినహాయింపును కోరుతూ సంబంధిత జిల్లా కలెక్టరు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ (భూసేకరణ) శాఖకు అభ్యర్థిస్తున్న పరిపాలనా శాఖ దరఖాస్తును ఇవ్వాలి.

3. ప్రజా ప్రయోజనాల మేరకు రెవెన్యూ (భూసేకరణ) శాఖ, చట్టం యొక్క 2 మరియు 10-ఎ విభాగం క్రింద నిర్వచించిన ప్రాజెక్టులకు సంబంధించి అధ్యాయం - II మరియు అధ్యాయం - III నిబంధనల వర్తింపును మినహాయిస్తూ చట్టంలోని 10 (ఎ) విభాగం క్రింద ఎ(2) ఫారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెజిట్ లో ఒక ప్రకటనను జారీ చేయాలి.

అధ్యాయం – IV

భూమి స్వచ్ఛంద సేకరణ (అమ్మకం)

11. ప్రజా ప్రయోజనార్థం అవసరమైనట్టి భూమి వివరాలను సమకూరుస్తూ, అభ్యర్థిత ఏజెన్సీ జిల్లాకలెక్టరు సమక్షంలో ఫారం - బిలో అభ్యర్థనను దాఖలు చేయాలి.
12. ఇటువంటి అభ్యర్థనను అందుకున్నపుడు, జిల్లా కలెక్టరు లేదా అధీకృత అధికారి తగిన పరిశీలన తరువాత ఆ అంశాన్ని చర్చించడం ద్వారా పరిష్కరించడం కోసం ప్రయోజనం ఉన్నట్టి/నష్టపోయినట్టి వ్యక్తులందరి నుండి ఫారం - సిలో క్లెయిములను ఆహ్వానిస్తూ ఒక పబ్లిక్ నోటీసును జారీచేయాలి.
13. నియమం 8 క్రింద ఏర్పాటైన సంప్రదింపుల కమిటీ సంప్రదింపులను చేపట్టాలి.
14. ఆ విధంగా చేపట్టిన సంప్రదింపులు మరియు తద్వారా పొందిన పరిష్కారాన్ని భూయజమానుల కొరకు ఫారం-జి 3 లో మరియు భూయజమానులు కానివారి కొరకు ఫారం జి-4 లో ఒప్పందం చేసుకోవాలి.
15. ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారం, జిల్లా కలెక్టరు లేదా అధీకృత అధికారి ఒక ఉత్తరువును జారీచేయాలి. దానిని జిల్లా గెజిట్ లో ప్రకటించాలి.

అయితే, భూ యజమానులకు ఉత్తరువు చేసిన ప్రతిఫలాలు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ పునరావాస మరియు పునఃస్థాపనలోని నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత నియమావళి 2014 లోని 26 నుండి 28 నియమాలతో పాటు మరియు 2013, భూసేకరణ పునరావాస మరియు పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలోని 30 మరియు 31 విభాగాలలోని నిబంధనల క్రింద ఇవ్వగలిగే ప్రతిఫలాల కంటే ఎక్కువగా ఉండాలి.

అధ్యాయం – V

పునరావాసం మరియు పునఃస్థాపన నిమిత్తం

ఏకమొత్తంగా చెల్లింపు

16. అధీకృత అధికారి తగిన విధంగా ముందస్తు నోటీసును ఇస్తూ సమగ్రమైన విచారణను చేపట్టిన తరువాత భూసేకరణ కారణంగా నష్టపోయిన కుటుంబాల వివరాలను తుదిగా నిర్ణయించాలి. ఒక పథకాన్ని ఆమోదం కొరకు జిల్లాకలెక్టరుకు పంపించాలి.

17. జిల్లా కలెక్టరు 2013, భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు మరియు పారదర్శకత చట్టంలోని ప్రయోజనాలను లేదా ఈ నియమావళికి గల అనుసూచి ప్రకారం, 2018, భూ సేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో పునరావాసం, పునఃస్థాపన ఏకమొత్తం ప్యాకేజీని గానీ ఎంచుకొనడానికి ప్రభావిత కుటుంబాలకు ఐచ్చికాలను ఇవ్వాలి.

18. జిల్లా కలెక్టరు, అనుసూచి ప్రకారం పునరావాస మరియు పునఃస్థాపనకు సంబంధించి ప్రాజెక్టు వల్ల దెబ్బతిన్న కుటుంబాల అభీష్టం మేరకు ఏకమొత్తం లేదా ఇతరత్రా చెల్లింపుకొరకు ఒక నిర్ణయం తీసుకోవాలి.

అయితే, భూ యజమానులకు ఉత్తరువు చేసిన ప్రతిఫలాలు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ పునరావాస మరియు పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత నియమావళి 2014 లోని 26 నుండి 28 నియమాలతో పాటు మరియు 2013, భూసేకరణ పునరావాస మరియు పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలోని 30 మరియు 31 విభాగాలలోని నిబంధనల క్రింద ఏకమొత్తం చెల్లింపు ఎక్కువగా ఉండాలి.

అయితే, సూచించినట్లుగా పునరావాస మరియు పునఃస్థాపనలకు సంబంధించిన ఏదేని ఒప్పందం లేదా ఏక మొత్తం, భూయజమానుల యొక్క ప్రతికూలతలకు భిన్నంగా, అసాధారణంగా ఉండకూడదు.

అధ్యాయం –VI

సమ్మతి

19. 2018లోని 22వ చట్టంలోని సవరించబడిన విభాగం 2 (2) ప్రకారం ఎలాంటి నిర్దిష్టమైన ప్రకటనను జారీచేయవలసిన అవసరం లేదు. అనుసూచేతర ప్రదేశంలోని భూ-సేకరణ కేసులలో 4(1) విభాగం క్రింద పంచాయతీ/గ్రామ సభను సంప్రదించాలి. అనుసూచిత ప్రాంతంలో పంచాయతీ/గ్రామసభ సమ్మతి తప్పని సరి. అధ్యాయం-2 మరియు అధ్యాయం-3 లను మినహాయించిన సందర్భాలలో అనుసూచేతర ప్రాంతంలో II (2) విభాగం క్రింద మరియు అనుసూచిత ప్రాంతంలో 41వ విభాగంతో పాటు II (2) విభాగం క్రింద సమ్మతిని తీసుకోవడానికి పంచాయతీ/గ్రామసభలను సంప్రదించాలి. ఈ రెండు సందర్భాలలో భూయజమానుల సమ్మతి తప్పనిసరి కాదు.

అధ్యాయం – VII

ఇతరత్రా

20. భూయజమానులకు నష్ట పరిహారం ప్రతిఫలం చెల్లిస్తున్నపుడు రెవెన్యూ రిజిస్ట్రేషను మరియు సర్వేరికార్డుల శాఖలోని అభ్యర్థిస్తున్న శాఖ/అధికారి పేరిట అవసరమైన మార్పులను చేర్చే విధంగా చూడవలసిందిగా అధీకృత అధికారిని ఆదేశిస్తూ జిల్లా కలెక్టరు ప్రొసీడింగులను జారీ చేస్తారు.

21. **ఇబ్బందుల తొలిగింపు** – ఈ నియమాలలోని ఏవేని నిబంధనలు లేదా అటువంటి నిబంధనల అమలు వివరణకు ఏదేని ఇబ్బంది తలెత్తినప్పుడు, సదరు ఇబ్బందులను తొలిగించడానికి వివరణలు/సూచనలను జారీచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారాలను కలిగి ఉంటుంది.

ఫారం – ఎ(1)

(విభాగం 10 ఎ మరియు నియమం 4ను చూడండి)

అధ్యాయం-II మరియు III నుండి మినహాయింపుకు అభ్యర్థన

2013, భూసేకరణ, పునరావాస మరియు పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు మరియు పారదర్శకత చట్టానికి సంబంధించిన 10 (ఎ) విభాగంలో ఉన్న నియమాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చట్టాన్ని వర్తింపచేయడానికి మరియు తదనుగుణంగా ప్రజా ప్రయోజనం దృష్ట్యా చట్టంలోని అధ్యాయం - II మరియు అధ్యాయం – III లోని నిబంధనల వర్తింపు నుండి మినహాయించాలని **(ప్రాజెక్టు పేరు)** ఇందుమూలంగా ప్రభుత్వం నిర్ణయించింది. మరియు సదరు ప్రాజెక్టుకు అవసరమైన కనీస భూమి విస్తీర్ణాన్ని ఖరారు చేయడంలో అన్ని ప్రయత్నాలు చేయడమయిందని కూడా ధృవీకరించడమయింది.

అభ్యర్థిస్తున్న పరిపాలక శాఖ ప్రభుత్వ కార్యదర్శి

ఫారం - ఎ(2)

(10ఎ విభాగం మరియు 4వ నియమాన్ని చూడండి)

అధ్యాయం II, III యొక్క మినహాయింపు కోసం ప్రకటన

ఫారం ఎ(i)లో అభ్యర్ధన శాఖచే దాఖలు చేసిన అభ్యర్ధన మీదట, 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారాన్ని పొందే హక్కు, పారదర్శకత చట్టంలోని 10(ఎ) విభాగంలో ఉన్న నిబంధనలకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దాని వర్తింపుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుమూలంగా ప్రజా ప్రయోజనం దృష్ట్యా చట్టంలోని అధ్యాయం-II మరియు అధ్యాయం-IIIలోని నియమాల నుండి **(ప్రాజెక్టు పేరు)** మినహాయిస్తున్నది. సదరు ప్రాజెక్టుకు అవసరమైన కనీస భూ విస్తీర్ణాన్ని ఖరారు చేయడంలో అన్ని ప్రయత్నాలను చేయడమయిందని కూడా ధృవీకరించడమయింది.

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) / జిల్లా కలెక్టరు

ఫారం – బి

(4/11వ నియమాన్ని చూడండి)

భూ సేకరణ కోసం అభ్యర్థన

ఈ క్రింది వారి నుండి :

అభ్యర్థిస్తున్న సంస్థ

పేరు, హోదా

ఈ క్రింది వారికి :

జిల్లా కలెక్టరు గారికి,

..... ప్రాజెక్టు / ప్రయోజనం కోసం ..... ఎకరాల భూమిని సేకరించాలని అభ్యర్థించడమయింది. మరియు సేకరించవలసి ఉన్న భూములను తెలిపే కంబైన్డ్ స్కెచ్ యొక్క మూడు ప్రతులతోపాటు జతపరచిన అనుబంధంలో వివరాలను సమకూర్చడమయింది. సేకరించవలసి ఉన్న భూమికి హద్దులను నిర్ధారించడమయిందని మరియు మీరు నిర్ణయించిన / నిర్ధారించిన తేదీ / సమయంలో తదుపరి అవసరమైన పూర్తి సమాచారాన్ని మరియు సహాయాన్ని అందించడమవుతుందని ధృవీకరించడమయింది.

2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన విధంగా 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) లోని 23 మరియు 30ఎ విభాగాలలోని నిబంధనల ప్రకారం భూమిని సేకరించాలని అభ్యర్థించడమయింది.

చట్టంలోని అధ్యాయం-II మరియు అధ్యాయం-III లోని నిబంధనల నుండి ఈ ప్రాజెక్టును మినహాయిస్తూ ఫారం-ఎ ని జతపరచడమయింది.

ఆర్&ఆర్ తోపాటు అవసరమైన సేకరణ వ్యయాన్ని అవసరమయినపుడు మీ కార్యాలయంలో డిపాజిట్ చేయడమవుతుంది.

భవధీయుడు

అభ్యర్థిస్తున్న ఏజెన్సీ

ఈ క్రింది వారికి ప్రతి :

కమీషనరు, ఎల్ఎ మరియు ఆర్&ఆర్, విజయవాడ.

ఫారం – బి (1) కు అనుబంధం

(i) జిల్లా పేరు

(ii) ప్రాజెక్టు పేరు

(iii) సేకరణ కోసం ప్రతిపాదించిన భూమి వివరాలు

మండలం పేరు (i)	గ్రామం పేరు (ii)	సర్వే నెం (iii)	విస్తీర్ణం (iv)

(iv) అభ్యర్థించబడిన మొత్తం విస్తీర్ణం (ఎకరాలు / చదరపు గజాలలో)

(v) ఎ) సేకరించాలని ప్రతిపాదించిన భూమిలో ఏవేని మతపరమైనకట్టడాలు, శ్మశాన వాటికలు లేదా సమాధులు మొదలగునవి ఉన్నాయా (అవును / కాదు).

(vi) బి) అయినట్లయితే, వాటిని చేర్చడానికి గల కారణాలు

అభ్యర్థిస్తున్న ఏజెన్సీ

ఫారం – బి (2) కి అనుబంధం

అభ్యర్థన పత్రంతో పాటు సమర్పించవలసిన ధృవపత్రం

ప్రాజెక్టు పేరు –

(1) చట్టం క్రింద సేకరించడం కోసం భూమిని కోరబడిన ప్రాజెక్టుకు ..... తేదీగల శాఖ యొక్క లేఖ నెం ..... ద్వారా పరిపాలన ఆమోదాన్ని ఇవ్వడమయిందని ధృవీకరించడమయింది.

(2) ప్రాజెక్టు యొక్క అంచనా వ్యయం రూ. ..... లు మరియు అవసరమైన బడ్జెటును మంజూరు చేయడమయింది. భూమి సేకరణ మరియు ఆర్&ఆర్ వ్యయం కోసం నిధులు లభ్యంగా ఉన్నాయి.

(3) భూ సేకరణ, సహాయ, పునరావాస అథారిటీ / హైకోర్టు /సుప్రీంకోర్టు ఇచ్చిన డిక్రీ / అవార్డు విషయంలో పూర్తి మొత్తాన్ని కలెక్టరు / జిల్లా కలెక్టరు ద్వారా చెల్లించడానికి ఈ శాఖ బాధ్యత వహిస్తుంది.

అభ్యర్థిస్తున్న ఏజెన్సీ

ఫారం – సి

ప్రకటన

(10ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రెవెన్యూ (ఎల్.ఎ) శాఖ

నెం. తేదీ :

ప్రజా ప్రయోజనం అంటే ..... కోసం ..... గ్రామం ..... మండలం ..... జిల్లాలోని మొత్తం ..... ఎకరాల భూమి అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం / కలెక్టరు భావిస్తున్నారు.

అందువల్ల, పైన పేర్కొనబడిన ప్రాజెక్టు కోసం ..... గ్రామం ..... మండలం ..... జిల్లాలో దాదాపు ..... ఎకరాలు అంటే ..... హెక్టార్ల ప్రామాణిక కొలత గల భూమిని సేకరణ కోసం ప్రతిపాదించడమయిందని ప్రకటించడమయింది. సవివర వివరణ ఈ క్రింది విధంగా ఉంది.

వరుస సంఖ్య	సర్వే నెం.	హక్కు రకం	భూమి రకం	సేకరణ క్రింద ప్రాంతం (ఎకరాలలో)	ప్రయోజనం గల వ్యక్తి పేరు, చిరునామా	సరిహద్దులు			
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర

చెట్లు
రకం
సంఖ్య

నిర్మాణాలు	
రకం	విస్తీర్ణం

2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన విధంగా 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) లోని 11(1)వ విభాగంలోని నిబంధనల క్రింద సంబంధితులందరికీ ఈ ప్రకటనను చేయడమయింది.

పని గంటల సమయంలో ..... ఏదేని పని దినాన జిల్లా కలెక్టరు కార్యాలయంలో భూమి ప్రణాళికను తనిఖీ చేయవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం/ కలెక్టర్-కం-సముచిత ప్రభుత్వం, సదరు చట్టంలోని 12వ విభాగంలో పొందుపరచి మరియు నిర్దిష్టపరచినట్లుగా భూమిని సర్వే చేయడం, ఏదేని భూమిని చదును చేయడం, భూమిని లోపలికి త్రవ్వడం లేదా బోర్లు వేయడం మరియు వారి పని యొక్క సక్రమమైన అమలు కోసం అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టి, వాటిని నమోదు చేయవలసిందిగా ..... అధీకృత అధికారిని మరియు ..... అతని సిబ్బందిని కోరడమయింది.

చట్టంలోని 11(4) విభాగం క్రింద, కలెక్టరు పూర్వ ఆమోదం లేకుండా అట్టి ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి ఏదేని లావాదేవీ లేదా ఏదేని భూమి యొక్క లావాదేవీల కారణం అంటే, అమ్మకం / కొనుగోలు మున్నగునవి లేదా అట్టి భూమిపై ఏవేని తాకట్టులను సృష్టించడం ఏ వ్యక్తీ చేయరాదు.

సేకరణకు సంబంధించి ఏవేని ఆక్షేపణలు ఉన్నట్లయితే, నష్టపరిహారానికి సంబంధించి సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం చట్టంలోని 15వ విభాగం క్రింద పొందుపరచినట్లుగా ఈ ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై రోజులు) రోజుల లోపల ప్రయోజనం ప్రభావితమైన వ్యక్తిచే క్లెయిములను జిల్లా కలెక్టరు / అధీకృత అధికారి సమక్షంలో దాఖలు చేయవచ్చు.

జిల్లా కలెక్టరు

ప్రదేశం :

తేదీ :

ఫారం – డి

(7వ నియమం చూడండి)

సంప్రదింపుల సంఘం ద్వారా పరిష్కారం కోసం క్లెయిములను కోరుతూ నోటీసు

..... తేదీగల గెజిటు ..... పేజీలో ప్రచురించిన 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన విధంగా 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) లోని ప్రకటనను పురస్కరించుకొని ..... కోసం ప్రజా ప్రయోజనం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ..... జిల్లాలోని ..... మండలంలోని ..... గ్రామంలోని ..... ఎకరాల ..... కొలతలు గల ..... సర్వే నెంబర్లలో పేర్కొన్న భూమి అవసరమయిందని ఇందుమూలంగా తెలియజేయడమయింది.

భూమిపై ప్రయోజనం గల వ్యక్తులందరినీ ..... (సమయం) లో ..... వద్ద ..... తేదీన సంప్రదింపుల సంఘం సమక్షంలో వారు వ్యక్తిగతంగా గానీ లేదా వారిచే అధికారం పొందిన వ్యక్తిగాగానీ హాజరవ్వాలని, మరియు సంప్రదింపుల సంఘం ద్వారా వారి క్లెయిముల పరిష్కారానికి అంగీకారాన్ని తెలియజేయాలని కోరడమయింది.

జిల్లా కలెక్టరు / సంప్రదింపుల సంఘం కన్వీనర్

ఫారం – ఇ 1

భూ యజమానుల కోసం

[7 (బి) (1) నియమాన్ని చూడండి]

రూ.10/-ల నాన్-జ్యుడిషియల్ స్టాంపు పేపరుపై డి.ఎల్.ఎల్.పి.సి. సమక్షంలో ప్రయోజనం గల వ్యక్తి(లు) వ్రాసి ఇవ్వవలసిన అఫిడవిట్

..... జిల్లాలోని ..... మండలం, ... గ్రామంలోని ..... సర్వే నెంబర్ లోని భూమి యొక్క యజమాని / యజమానులు అయిన ..... కుమారుడు / భార్య / కుమార్తె అయిన శ్రీ / శ్రీమతి / కుమారి ..... అను నేను / మేము ..... ప్రయోజనం నిమిత్తం కలెక్టరుకు నా / మా సమ్మతి ద్వారా స్వచ్ఛంధ విక్రయం / విక్రయానికి ఇందుమూలంగా అంగీకరిస్తున్నాను/అంగీకరిస్తున్నాం.

పైన పేర్కొన్న భూమి యొక్క అసలు యజమాని / యజమానులమైన నేను / మేము ఆ భూమి ఎటువంటి ఆక్రమణలో లేదని నేను / మేము సత్యనిష్టతో ప్రమాణపూర్వకంగా వాగ్దానం చేస్తున్నాను. ఈ భూమి కోసం చెల్లించదగిన విక్రయ ప్రయోజనాన్ని నాకు చెల్లించనగును / ..... కు చెల్లించనగును.

పునరావాసం మరియు పునఃస్థాపన మున్నగు వాటి నిమిత్తం అవగతమైన జీవనోపాధి నష్టం / తత్సమానమైన వ్యయాలతోపాటు భూమికి చెందిన భూ సంబంధితాల విక్రయ ప్రయోజనాలన్నింటినీ కలిపి చెల్లించేందుకు నేను / మేము అంగీకరించదగిన వారమై జిల్లా స్థాయి సంప్రదింపుల సంఘంలో అంగీకరిస్తున్నాను.

ఏదేని న్యాయ స్థానం లేదా ఏదేని ఇతర ఫోరం / ప్రాధికార సంస్థలో అత్యధిక ప్రతిఫలం చెల్లింపు కోసం నేను / మేము క్లెయిం చేయమని, జిల్లా స్థాయి సంప్రదింపుల సంఘంలో ఖరారు చేసిన విక్రయ ఒప్పందానికి నేను / మేము కట్టుబడి ఉంటామని నేను / మేము ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాము.

భూమి యజమానుల సంతకం మరియు పేరు

తేదీ :

కలెక్టర్ / అధీకృత ప్రతినిధి ధృవీకరణ
పేరు మరియు హోదా :
తేదీ :

ఫారం జి – III

(14వ నియమం చూడండి)

ఒప్పందం

(భూ యజమానులతో)

(30ఎ, 31ఎ విభాగం క్రింద)

ఈ 20..... సంవత్సరంలో ..... నెలలో ..... తేదీన .....,

ఇక మీదట ''యజమాని'' అని పేర్కొనే ..... (సందర్భం లేదా అందుకు సంబంధించిన అర్థానికి విరుద్ధంగా ఉన్నప్పుడు తప్ప ఈ పదజాలంలో ఆయన వారసులు, అమలుదారులు, పరిపాలకులు చేరివుంటారు) మరియు మరొక పక్షాన, సంప్రదింపు సంఘంచే సిఫారసు చేయబడి ఇక మీదట ''అభ్యర్థిస్తున్న ఏజెన్సీ'' అని పేర్కొనే ..... ద్వారా ప్రాతినిధ్యం వహించిన ''అభ్యర్థిస్తున్న ఏజెన్సీ'' మధ్య ఒప్పందాన్ని చేసుకోవడమయింది.

మరియు కాగా, ఇకమీదట సదరు భూమి/భూములుగా పిలవబడే ఈ క్రింద భూమి/భూములలో యాజమాని/యాజమానుల హక్కు, అధికారపత్రం, ప్రయోజనాలను ఈ క్రింది విధంగా నిర్దిష్టపర్చడమయింది :-

ఆస్తికి స్పష్టమైన యజమాని/యజమానులుగా ఉంటూ లేదా అంతిమంగా యాజమాన్యత హక్కును కల్పించే సామర్థ్యం ఉండి అందులో ప్రయోజనంను కలిగివున్న వ్యక్తులను ఇకమీదట పేర్కనడమయింది మరియు ఇందుమూలంగా ఈ క్రింది వాటాలను తెలియజేయడమయింది. అవేవంటే :-

1. ..... తండ్రి పేరు ..... వాటా

2. ..... తండ్రి పేరు ..... వాటా

3. ..... తండ్రి పేరు ..... వాటా

మరియు కాగా, ... తేదీగల నెం. ..... ప్రకటన క్రింద 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) లోని 11వ విభాగం క్రింద సదరు భూమి/భూములను నోటిపై చేస్తూ, సదరు చట్టం క్రింద ..... తేదీన వార్తపత్రికలో ప్రచురించడమయింది. మరియు కాగా ప్రభావితమైన వ్యక్తులు వ్రాతపూర్వకంగా వారి అంగీకారాన్ని తెలియజేశారు.

మరియు కాగా, యజమాని మరియు అభ్యర్థిస్తున్న ఏజెన్సీ ..... (జిల్లా) ..... (మండలం) ..... గ్రామంలో గల ..... విస్తీర్ణం కోసం ..... ఏక మొత్తం ఒప్పందంగా ..... నష్టపరిహారం చెల్లింపు కోసం అంగీకరించారు ఏక మొత్తం ఒప్పందం భూమి మార్కెట్ విలువను సూచిస్తుంది. ఇందులో నిర్మాణాల విలువ, చెట్ల విలువ, సొలాటియం మరియు ఈ నియమావళి క్రింద షెడ్యూలు ప్రకారం పునరావాసం, పునఃస్థాపన చేరివుంటుంది. అంతేగాక దానిని వారిమధ్య పంపిణీని ఇకమీదట పొందుపర్చడమయింది.

మరియు కాగా, యజమాని ఈ ఒప్పందంలోని విషయాంశాలు, విధానంకు సంబంధించి ఏవేని వివాదాన్ని లేవనేత్తే ఉద్దేశాన్ని కలిగిలేరు మరియు ఈ ఒప్పందంలోని నష్టపరిహారం, విషయాంశాలు, విధానం సంబంధించినంత మేరకు ఏదేని న్యాయస్థానానికి లేదా ప్రాధికార సంస్థకు ఏదేని సూచనను చేసే ఉద్దేశంతో లేరు.

భూ యజమానుల సంతకాలు

1.
2.
3.

కలెక్టరు ద్వారా ప్రాతినిధ్యం వహించబడే ప్రభుత్వం సంతకం.

ఫారం జి – IV

(భూ యజమానులు కానట్టి ఇతరులు)

(14వ నియమం చూడండి)

ఒప్పందం

(30ఎ, 31ఎ విభాగం క్రింద)

ఈ 20..... సంవత్సరంలో ..... నెలలో ..... తేదీన .....,

ఒక పక్షాన 'ప్రయోజనం గల వ్యక్తులు' (సందర్భం లేదా అందుకు సంబంధించిన అర్థానికి విరుద్ధంగా ఉన్నప్పుడు తప్ప ఈ పదజాలంలో వారి వారసులు, అసైనీలు చేరివుంటారు) మరియు సంప్రదింపు సంఘంచే సిఫారసు చేయబడి మరొక పక్షాన ఇక మీదట ''ప్రభుత్వం'' అని పిలవబడి కలెక్టరుచే ప్రాతినిధ్యం వహించిన ''ప్రభుత్వం'' మధ్య ఒప్పందాన్ని చేసుకోవడమయింది.

మరియు కాగా, ఇకమీదట సదరు భూమి/భూములుగా పిలవబడే ఈ క్రింద భూమి/భూములలో ప్రయోజనం గల పక్షం/పక్షాల హక్కు, ప్రయోజనాన్ని ఈ క్రింది విధంగా నిర్దిష్టపర్చడమయింది :-

సంబంధిత షరతులు/ప్రయోజనం స్వభావంతో ఈ దిగువ యాజమానుల క్రింద ప్రయోజనం గల పక్షం/పక్షాలు భూమి /భూములను కలిగివున్నాయి :-

1. ..... తండ్రి పేరు ..... ఖచ్చితమైన షరతులు

   మరియు ప్రయోజనం స్వభావం .....

2. ..... తండ్రి పేరు ..... ఖచ్చితమైన షరతులు

   మరియు ప్రయోజనం స్వభావం .....

3. ..... తండ్రి పేరు ..... ఖచ్చితమైన షరతులు

   మరియు ప్రయోజనం స్వభావం .....

మరియు కాగా ..... తేదీగల నెం. ..... ప్రకటన క్రింద 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) లోని 11వ విభాగం క్రింద సదరు భూమి/భూములను నోటిపై చేస్తూ, సదరు చట్టం క్రింద ..... తేదీన వార్తాపత్రికలో ప్రచురించడమయింది. మరియు కాగా ప్రభావితమైన వ్యక్తులు వ్రాతపూర్వకంగా వారి అంగీకారాన్ని తెలియజేశారు.

మరియు కాగా, ప్రయోజనం గల పక్షం మరియు అభ్యర్థిస్తున్న ఏజెన్సీ ..... (జిల్లా) ..... (మండలం) ..... గ్రామంలో గల ..... విస్తీర్ణం కోసం ..... ఏక మొత్తం ఒప్పందంగా ..... నష్టపరిహారం చెల్లింపు కోసం అంగీకరించారు. ఏక మొత్తం ఒప్పందం చట్టం క్రింద నియమావళికి గల షెడ్యూలులో పొందుపర్చిన నిబంధనల ప్రకారం పునరావాసం, పునఃస్థాపన ప్రయోజనాలను సూచిస్తుంది.

మరియు కాగా, ప్రయోజనం గల పక్షాలు ఈ ఒప్పందంలోని విషయాంశాలు, విధానంకు సంబంధించి ఏవేని వివాదాన్ని లేవనేత్తే ఉద్దేశాన్ని కలిగిలేరు మరియు యజమాని/ప్రయోజనం గల వ్యక్తి ఈ ఒప్పందంలోని నష్టపరిహారం, విషయాంశాలు, విధానం సంబంధించినంత మేరకు ఏదేని న్యాయస్థానానికి లేదా ప్రాధికార సంస్థకు ఏదేని సూచనను చేసే ఉద్దేశంతోను లేరు.

భూమిపై ప్రయోజనం గల వ్యక్తుల సంతకాలు

1.

2.

3.

కలెక్టరు ద్వారా ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం సంతకం.

ఫారం జి – I

(9వ నియమం చూడండి)

ఒప్పందం

(భూ యజమానులతో)

(23ఎ, 31ఎ విభాగం క్రింద)

ఈ 20..... సంవత్సరంలో ..... నెలలో ..... తేదీన .....,

…… ఇక మీదట ''యజమాని'' అని పిలవడమవుతుంది (సందర్భం లేదా అందుకు సంబంధించిన అర్థానికి విరుద్ధంగా ఉన్నప్పుడు తప్ప ఈ పదజాలంలో అతని వారసులు, అమలుదారులు చేరివుంటారు) మరియు ..... ద్వారా ప్రాతినిధ్యం వహించిన ''అభ్యర్థిస్తున్న ఏజెన్సీ'' మధ్య ఒప్పందాన్ని చేసుకోవడమయింది. మరొక పక్కాన, సంప్రదింపు సంఘంచే సిఫారసు చేయబడి ఇక మీదట ''అభ్యర్థిస్తున్న ఏజెన్సీ'' అని పిలవడమవుతుంది.

మరియు కాగా, ఇకమీదట సదరు భూమి/భూములుగా పిలవబడే ఈ క్రింద భూమి/భూములలో యాజమాని/యాజమానుల హక్కు, అధికారపత్రం, ప్రయోజనాలను ఈ క్రింది విధంగా నిర్దిష్టపర్చడమయింది :-

ఆస్తికి స్పష్టమైన యజమాని/యజమానులుగా ఉంటూ లేదా అంతిమంగా యాజమాన్యత హక్కును కల్పించే సామర్థ్యం ఉండి అందులో ప్రయోజనంను కలిగివున్న వ్యక్తులను ఇకమీదట పేర్కనడమయింది. మరియు ఇందుమూలంగా ఈ క్రింది వాటాలను తెలియజేయడమయింది. అవేవంటే :-

1. ..... తండ్రి పేరు ..... వాటా

2. ..... తండ్రి పేరు ..... వాటా

3. ..... తండ్రి పేరు ..... వాటా

మరియు కాగా, ... తేదీగల నెం. ..... ప్రకటన క్రింద 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) లోని 11వ విభాగం క్రింద సదరు భూమి/భూములను నోటిపై చేస్తూ, సదరు చట్టం క్రింద ..... తేదీన వార్తాపత్రికలో ప్రచురించడమయింది. మరియు కాగా ప్రభావితమైన వ్యక్తులు వ్రాతపూర్వకంగా వారి అంగీకారాన్ని తెలియజేశారు.

మరియు కాగా, యజమాని మరియు అభ్యర్థిస్తున్న ఏజెన్సీ ..... (జిల్లా) ..... (మండలం) ..... గ్రామంలో గల ..... విస్తీర్ణం కోసం ..... ఏక మొత్తం ఒప్పందంగా ..... నష్టపరిహారం చెల్లింపు కోసం అంగీకరించారు ఏక మొత్తం ఒప్పందం భూమి మార్కెట్ విలువను సూచిస్తుంది. ఇందులో నిర్మాణాల విలువ, చెట్ల విలువ, సొలాటియం మరియు ఈ నియమావళి క్రింద షెడ్యూలు ప్రకారం పునరావాసం, పునఃస్థాపన చేరివుంటుంది. అంతేగాక దానిని వారిమధ్య పంపిణీని ఇకమీదట పొందుపర్చడమయింది.

మరియు కాగా, యజమాని ఈ ఒప్పందంలోని విషయాంశాలు, విధానంకు సంబంధించి ఏవేని వివాదాన్ని లేవనేత్తే ఉద్దేశాన్ని కలిగిలేరు మరియు ఈ ఒప్పందంలోని నష్టపరిహారం, విషయాంశాలు, విధానం సంబంధించినంత మేరకు ఏదేని న్యాయస్థానానికి లేదా ప్రాధికార సంస్థకు ఏదేని సూచనను చేసే ఉద్దేశంతో లేరు.

భూ యజమానుల సంతకాలు

1.
2.
3.

అభ్యర్థిస్తున్న ఏజెన్సీ సంతకం

సంప్రదింపుల సంఘం కన్వీనర్ చే ధృవీకరించడమయింది

ఫారం జి – II

(భూ యజమానులు కానట్టి ఇతరులు)

(9వ నియమం చూడండి)

ఒప్పందం

(23ఎ, 31ఎ విభాగం క్రింద)

ఈ 20..... సంవత్సరంలో ..... నెలలో ..... తేదీన .....,

ఒక పక్షాన 'ప్రయోజనం గల వ్యక్తులు' (సందర్భం లేదా అందుకు సంబంధించిన అర్థానికి విరుద్ధంగా ఉన్నప్పుడు తప్ప ఈ పదజాలంలో వారి వారసులు, అసైనీలు చేరివుంటారు) మరియు అభ్యర్థిస్తున్న ఏజెన్సీచే మరొక పక్షాన ఇక మీదట ''అభ్యర్థిస్తున్న ఏజెన్సీ'' అని పిలవబడి అభ్యర్థిస్తున్న ఏజెన్సీచే ప్రాతినిధ్యం వహించిన ''ప్రభుత్వం'' మధ్య ఒప్పందాన్ని చేసుకోవడమయింది.

మరియు కాగా, ఇకమీదట సదరు భూమి/భూములుగా పిలవబడే ఈ క్రింద భూమి/భూములలో ప్రయోజనం గల పక్షం/పక్షాల హక్కు, ప్రయోజనాన్ని ఈ క్రింది విధంగా నిర్దిష్టపర్చడమయింది :-

సంబంధిత షరతులు/ప్రయోజనం స్వభావంతో ఈ దిగువ యాజమానుల క్రింద ప్రయోజనంగా పక్షం/పక్షాలు భూమి /భూములను కలిగివున్నాయి :-

1. ..... తండ్రి పేరు ..... ఖచ్చితమైన షరతులు

మరియు ప్రయోజనం స్వభావం .....

2. ..... తండ్రి పేరు ..... ఖచ్చితమైన షరతులు

మరియు ప్రయోజనం స్వభావం .....

3. ..... తండ్రి పేరు ..... ఖచ్చితమైన షరతులు

మరియు ప్రయోజనం స్వభావం .....

మరియు కాగా, ... తేదీగల నెం. ..... ప్రకటన క్రింద 2018, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన 2013, భూ సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) లోని 11వ విభాగం క్రింద సదరు భూమి/భూములను నోటిపై చేస్తూ, సదరు చట్టం క్రింద ..... తేదీన వార్తాపత్రికలో ప్రచురించడమయింది. మరియు కాగా ప్రభావితమైన వ్యక్తులు వ్రాతపూర్వకంగా వారి అంగీకారాన్ని తెలియజేశారు.

మరియు కాగా, ప్రయోజనం గల పక్షం మరియు అభ్యర్థిస్తున్న ఏజెన్సీ ..... (జిల్లా) ..... (మండలం) ..... గ్రామంలో గల ..... విస్తీర్ణం కోసం ..... ఏక మొత్తం ఒప్పందంగా ..... నష్టపరిహారం చెల్లింపు కోసం అంగీకరించారు. ఏక మొత్తం ఒప్పందం చట్టం క్రింద నియమావళికి గల షెడ్యూలులో పొందుపర్చిన నిబంధనల ప్రకారం పునరావాసం, పునఃస్థాపన ప్రయోజనాలను సూచిస్తుంది.

మరియు కాగా, ప్రయోజనం గల పక్షాలు ఈ ఒప్పందంలోని విషయాంశాలు, విధానంకు సంబంధించి ఏవేని వివాదాన్ని లేవనేత్తే ఉద్దేశాన్ని కలిగిలేరు మరియు యజమాని/ప్రయోజనం గల వ్యక్తి ఈ ఒప్పందంలోని నష్టపరిహారం, విషయాంశాలు, విధానం సంబంధించినంత మేరకు ఏదేని న్యాయస్థానానికి లేదా ప్రాధికార సంస్థకు ఏదేని సూచనను చేసే ఉద్దేశంతోను లేరు.

భూమిపై ప్రయోజనం గల వ్యక్తుల సంతకాలు

1.
2.
3.

అభ్యర్థిస్తున్న ఏజెన్సీ సంతకం

సంప్రదింపుల సంఘం కన్వీనరుచే ధృవీకరించడమయింది.

ఫారం –ఇ II

(భూ యజమానుల కానట్టి ఇతరుల కోసం)

(7 (బి) (ii) వ నియమాన్ని చూడండి)

నేను/మేము అనగా ..... గారి కుమారుడు/భార్య/కూతురు అయిన శ్రీ/శ్రీమతి/కుమారి ..... అనబడే నేను/మేము ..... జిల్లా ..... మండలం ..... గ్రామంలోని ..... సర్వే నెంబరులో గల భూమిపై ప్రయోజనాన్ని కలిగివున్న వ్యక్తులుగా ఉన్నాను/ఉన్నాం.

నేను/మేము సదరు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తిగా నా/మా క్లెయింకు మద్దతుగా ..... దస్తావేజును జతపరుస్తున్నాను/ము.

నేను / మేము చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం ఏక మొత్తంగా ఆర్ & ఆర్ ప్రయోజనాలను స్వీకరించడానికి ఇందుమూలంగా అంగీకరింస్తున్నాను/ము.

నేను/మేము ఏదేని న్యాయ స్థానం లేదా ఏదేని ఇతర ఫోరం/ ప్రాధికార సంస్థలో అధిక ప్రతిఫలం చెల్లింపు కోసం క్లెయిం చేయనని/చేయమని మరియు జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీచే ఖరారు చేయబడిన మొత్తానికి కట్టుబడి ఉంటానని / ఉంటామని / ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను/ప్రకటిస్తున్నాం.

ప్రయోజనం వున్న వ్యక్తుల సంతకం, పేరు

తేదీ :

ఫారం –ఎఫ్

జిల్లా కలెక్టరుచే ప్రకటన

(7 (సి) వ నియమం చూడండి)

ప్రజా ప్రయోజనం కోసం ప్రాజెక్టు కోసం భూమి సేకరణ కోసం

..... తేదీగల నెం. ..... లేఖ ద్వారా ప్రకటన జారీ చేయబడి, ... లో ప్రచురించబడింది.

సదరు ప్రకటనకు స్పందనగా, ఈ క్రింది ప్రభావిత వ్యక్తులు (భూ యజమానులు మరియు ఇతరులు) సంప్రదింపుల ద్వారా వారి క్లెయింలను పరిష్కరించుకోవడానికి ముందుకు వచ్చారు. అంగీకరిస్తున్న ప్రభావిత వ్యక్తుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(i) భూ యజమానులు

భూ యజమాని పేరు, చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	రిమార్కులు

(ii) భూ యజమానులు కానట్టి ఇతరులు

ప్రయోజనం ఉన్న వ్యక్తి పేరు, చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	ప్రయోజనం స్వభావం

ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోపు ఏవేని క్లెయిం మరియు ఆక్షేపణలు ఉన్నట్లయితే, వాటిని జిల్లా కలెక్టరు/కలెక్టరు సమక్షంలో దాఖలు చేయవలసిందిగా కోరుతూ ఇందుమూలంగా ప్రకటించడమయింది.

జిల్లా కలెక్టరు / కలెక్టరు సంతకం

తేదీ :